# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :273 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 02-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## తిరుమలలో ముగిసిన ఉత్తరద్వార దర్శనం

తిరుమల,కొత్త ఏడాది మొదటి నెలలో తిరుమల శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని టీటీడీ అధికారికంగా తెలిపింది. జనవరి నెలలో మొత్తం 11 విశేష పర్వదినాలున్నట్లు టీటీడీ తెలిపింది. 1న శ్రీవారి ఆలయంలో పెద్దశాత్తుమొర, వైకుంఠద్వార దర్శనం ముగిసింది. ఇదిలా ఉంటే మంగళవారం భక్తులకు శ్రీవారి సర్వదర్శనాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రారంభించిన ఉత్తర ద్వారాదర్శనం నేటితో ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 23 నుంచి 10 రోజులపాటు ప్రారంభంకాగా నిత్యం 60 వేల నుంచి 80 వేల మంది భక్తుల దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు సర్వదర్శనాన్ని రద్దు చేసి, దాదాపు 8 లక్షల మందికి పైగా ప్రత్యేక ఉచిత టోకెన్లు ఉచితంగా పంపిణీ చేసి ఉత్తర ద్వారదర్శనాని కి ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జనవరి 5న శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ముగియనుండగా, జనవరి 6న తిరుమల శ్రీవారు తిరుమలనంబి సన్నిధికి వేంచేపు చేస్తారు. ఇక జనవరి 7న సర్వ ఏకాదశి కాగా, జనవరి 9న తొండరడిప్పొడి యాళ్వార్ వర్షతిరునక్షత్రం నిర్వహించనున్నారు.

# తెలంగాణలో మద్యం అమ్మకాల్లో రికార్డు



హైదరాబాద్,జనవరి1: పండగ ఏదైనా తెలంగాణలో బీర్లు పొంగాల్సిందే. ఇక న్యూఇయర్ అయితే అమ్మకాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాల్లో తెలంగాణ దుమ్మురేపింది. ఆదివారం ఒక్కరోజే 19 ప్రభుత్వ డిపోల నుంచి లక్ష 30 వేల కేసుల లిక్కర్, లక్ష 35 వేల కేసుల బీర్ అమ్మకాలు జరిగాయట. నిన్న ఒక్కరోజే ప్రభుత్వానికి రూ.125 కోట్ల ఆదాయం సమకూరిందని సమాచారం. ఈ సారి డిసెంబర్ 31 ఆదివారం కావడంతో మధ్యాహ్నం నుంచే వైన్స్‌ల వద్ద రద్దీ కనిపించింది. మూడు రోజుల్లో లిక్కర్ అమ్మకాలు ఆకాశాన్నంటాయి. డిసెంబర్ 29, 30, 31వ తేదీల్లో రూ.658 కోట్ల లిక్కర్ అమ్మకాలు జరిగినట్లు సమాచారం. మొత్తంగా 3 రోజుల్లో 4.76 లక్షల లిక్కర్ కేసులు... 6.31 లక్షల బీర్ కేసులు అమ్ముడ య్యాయి. ఈ మూడు రోజుల్లో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వచ్చింది. ఇకపోతే తెలంగాణలో మందుబాబులు గత ఏడాది తెగతాగేశారు. డిసెంబర్ నెలలో అయితే రికార్డులు సృష్టించారు. కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూర్చింది. తెలంగాణలో డిసెంబర్ చివరి వారంలో రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు జరిగాయని లెక్కలు చెబుతున్నాయి.తెలంగాణలో న్యూ ఇయర్ సందర్భంగా లిక్కర్ సేల్స్ జోరుగా సాగాయిన్యూ ఇయర్ సందర్భంగా అర్ధరాత్రి 12 గంటల వరకు లిక్కర్ షాపులు, వైన్స్‌కి అనుమతి ఇవ్వడం, బార్‌లకు ఒంటి గంట వరకు ఓపెన్ ఉండడంతో మందుబాబులు పండగ చేసుకున్నారు. డిసెంబర్ 28న రూ.133 కోట్లు, 29న రూ.179 కోట్లు, 31న అత్యధికంగా రూ.313 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో తెలంగాణలో మద్యం ఏరులై పారింది. వేడుకల పేరుతో జనం విచ్చలవిడిగా మద్యం కొనుగోలు చేశారు. 2023 డిసెంబర్ 31న పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ చేసుకున్నసంబరాలు ప్రభుత్వ ఖజానను నింపాయి. తెలంగాణలో ఒక్కరోజే 313కోట్ల రూపాయల లిక్కర్ అమ్ముడైంది. ఒక్కరోజులో మద్యం విక్రయాలు జరిగిన తీరు ఇప్పుడు అందర్ని ముక్కున వేలేసుకునేలా చేస్తోంది.

# నగరంలో పోలీసుల తనిఖీలు..

## పదిలోపు వెళ్లే వారిపైనా కొరడా..డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుకున్న వాహనాలు స్వాధీనం

హైదరాబాద్,జనవరి1: రాజధాని హైదరాబాద్‌లో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. చాలా మంది తమ కుటుంబాలతో కలిసి కొత్త ఏడాది వేడుకలు నిర్వహించుకోగా, మరోవైపు యువత ఆనందాన్ని రెట్టింపు చేసేలా హోటళ్లు, పబ్‌లు, రిసార్టులు మిరుమిట్లు గొలిపేలా ఈవెంట్లు నిర్వహించాయి. అర్ధరాత్రి దాటేదాక రోడ్లపై తిరుగుతూ, పటాకులు కాలుస్తూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. అయితే పోలీసులు ముమ్మరంగా డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందుబాబుల పనిపట్టారు. గతానికి భిన్నంగా రాత్రి 8 గంటల నుంచే తనిఖీలు మొదలు పెట్టారు. ఎక్కడిక్కడ ఇంటికి వెళుతున్న వారిని ఆపి తనిఖీలు చేసారు. దీంతో పదిలోపే ఇంటికి సజావుగా వెళుతున్న వారు సైతం పట్టుబడ్డారు. గతంలో ఎప్పుడు కూడా ఇలా జరగలేదు. అలాగే వాహనాలను స్వాధీనం చేసుకుని, సోమవారం సెలవు అంటూ వాహనాలను అప్పగించలేదు. హైదరాబాద్, సైబరాబా కమిషనరేట్లలో కలిసి 2700కుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదుచేశారు. ఇందులో అత్యధికంగా హైదరాబాద్‌లో 1500లకుపైగా కేసులు నమోదవగా, సైబరాబాద్‌లో 1241 కేసులు ఉన్నాయి. సైబరాబాద్‌లో ఇద్దరు మహిళలతోపాటు తాగి వాహనాలు నడిపన 1239 మందిపై పోలీసులు కేసులు నమోదుచేశారు. తాగి డ్రైవింగ్ చేసిన కేసుల్లో 938 బైకులు, 21 ఆటోలు, 275 కార్లు, 7 భారీ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పలుచోట్ల పోలీసులతో వాహనదారులు వాగ్వాదానికి దిగారు. కాగా, జంటనగరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నగరంలోన్ని ÷÷-లఓల్గ÷వర్లు, ఓఆర్‌ఆర్‌ను ఆదివారం రాత్రి 8 గంటలకే మూసివేశారు. పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై విమానం టికెట్ ఉన్నవారికి మాత్రమే అనుమతించారు.హైదరాబాద్ నగరంలో నూతన సంవత్సవరం సందర్భంగా యువత హంగామా అంతాఇంతా కాదు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గత రాత్రి రోడ్లపై యువత ఫుల్ ఎంజాయ్ చేశారు. అయితే పలువురు మంది పార్టీలు కూడా చేసుకున్నారు. మందు సేవించి రోడ్లపైకి వచ్చిన పలువురు మందుబాబులు పోలీసులకు చిక్కారు.



న్యూఇయర్ రోజు పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అనేక మంది మందుబాబులు పట్టుబడ్డారు. పట్టుబడిన మందుబాబుల వివరాలను సోమవారం పోలీసులు మీడియాకు వివరించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒక్క డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులోని 1241 కేసులను సైబరాబాద్ పోలీసులు నమోదు చేశారు. అందులో 1239 మంది పురుషులు కాగా ఇద్దరు మహిళలపై కేసు నమోదు అయ్యింది. ఎక్కువుగా 938 ద్విచక్ర వాహనాలపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనాలు 938, త్రీ వీలర్స్ 21, ఫోర్ వీలర్స్ 275, హెవీ వెహికల్స్ 7 మొత్తం 1241 కేసులు నమోదు అయ్యాయి. పట్టుబడిన వారిలో 18 నుంచి 25 సంవత్సరాల వయసున్న వారు 382 మంది ఉండగా.. 26 సంవత్సరాలు నుంచి 35 వయసున్న వారు 536 మంది ఉన్నారు. సైబరాబాద్ కమిషనర్ పరిధిలో ఎక్కువగా మియాపూనర్‌లో 253 కేసులు నమోదు అయ్యాయి. అయితే డ్రగ్స్ కిట్‌తో టెస్టులు చేసినప్పటికీ ఎలాంటి కేసులు నమోదు కాలేదు. న్యూసెన్స్, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# న్యూ ఇయర్‌లో ఇస్రో మరో ఘనత

శ్రీహరికోట,భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికింది. అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల అంటే బ్లాక్‌హోల్ అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్‌ను ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిప్పులుచిమ్ముతూ రోదసీలోకి దూసుకెళ్లిన వాహకనౌక 21.5 నిమిషాల్లో నిర్దేశిత కక్ష్యలోకి అత్యాధునిక ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. దీంతోపాటు మరో పది ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళున్నది. ఖగోళ శాస్త్రంలో సరికొత్త చరిత్రకు ఇస్రో నాంది పలుకబోతున్నది. ఇది భారత్ తొలి పొలారిమెట్రీ మిషన్ కాగా.. ప్రపంచంలో రెండోది. ఇంతకు ముందు ఈ తరహా మిషన్ అమెరికా చేపట్టింది. సవాళ్లతో కూడుకున్న పల్సర్‌లు, బ్లాక్‌హోల్ ఎక్స్ రే బైనరీలు, యాక్టివ్ గెలాక్సీ న్యూక్లియోలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్ నోవా అవశేషాలతో సహా విశ్వంలో గుర్తించబడిన 50 ప్రకాశవంతమైన మూలాలను ఎక్స్‌పోశాట్ అధ్యయనం చేయనున్నది. ఈ ఉపగ్రహాన్ని 500-700 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార దిగువ భూ కక్ష్యలో ప్రవేశపెడుతారు. ఐదేండ్లపాటు సేవలందించనున్న ఎక్స్‌పోశాట్‌లో రెండు పేలోడ్స్ ఉన్నాయి. పాలీఎక్స్ (ఎక్స్-కిరణాలలో పొలారిమీటర్ పరికరం), ఎక్స్-రే స్పెక్ట్రోస్కోపీ, టైమింగ్ (ఎక్స్‌పెక్ట్-ఎక్స్‌స్‌పీఈసీటీ)ను అమర్చారు. పాలీఎక్స్‌ను రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేయగా, ఎక్స్‌పెక్ట్‌ను యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు చెందిన స్పేస్ ఆస్ట్రానమీ గ్రూప్ రూపొందించింది. ఖగోళ వస్తువులు, తోకచుకుల నుంచి సుదూర గెలాక్సీల వరకు సమాచారాన్ని



ఎక్స్‌పోశాట్ సేకరించనున్నది. ఇకపోతే ఆదిత్య ఎల్1 మిషన్ సక్సెఫుల్‌గా సాగుతోందని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. నిర్దేశిత ఎల్ 1 పాయింట్ వద్దకు ఆదిత్య ఉపగ్రహం జనవరి ఆరో తేదీన చేరుకోనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. ఇవాళ పీఎస్ఎల్వీ సీ58 ఎక్స్‌పోశాట్ మిషన్ ప్రయోగం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎక్స్‌పోశాట్ ద్వారా కృష్ణ బిల్వాల అధ్యయనం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్స్ రే పోలారిమెట్రీ మిషన్ విశిష్టమైందని, ఈ మిషన్ అందించే డేటాను అధ్యయనం చేసేందుకు సుమారు 100 మంది శాస్త్రవేత్తలను కూడా రిక్రూట్ చేస్తున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. బ్లాక్ హోల్స్ గురించి ఆ శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా స్టడీ చేయనున్నట్లు చెప్పారు.

# కొత్త సంవత్సరం...ఆలయాలలో పోటెత్తిన భక్త జనం..



హైదరాబాద్,నూతన సంవత్సరం సందర్భంగా ఎపి,తెలంగాణ ఆలయాలు కిటకిటలాడాయి. ఏపీలోని తిరుమల, శ్రీశైలం, సింహాచలంతో పాటు తెలంగాణలో యాదాద్రి, వేములవాడ, భద్రాద్రి, బాసర తదితర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తిరుమల శ్రీవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచీ తరలివచ్చారు. స్వామివారి కృపాకటాక్షాలు తమపై ఉండాలని ప్రార్థించారు. దీంతో శ్రీవారి ఆలయ పరిసరాల్లో కోలాహలం నెలకొంది. శ్రీవారిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దంపతులు, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దర్శించుకున్నారు. వారికి రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు గవర్నర్ తమిళిసై తెలిపారు. కాగా తిరుమలలో శ్రీవారి దర్శనానికి 14 గంటల సమయం తీసుకుంటున్నది..

రాజన్న ఆలయం...

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. కొత్త ఏడాది తొలి రోజు కావడం, మేడారం జాతరకు ముందుగా భక్తులు రాజన్నను దర్శించుకోవడానికి వస్తుండడంతో గర్భాలయంలో ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు.. స్వామి వారికి కోడె మొక్కులను చెల్లించుకుంటున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం ..

ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని విశేష పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం కలిసి రావాలంటూ వేడుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

యాదాద్రిలో...

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతున్నది. ప్రత్యేక దర్శనానికి 2 గంటలు పడుతున్నది.

చిలుకూరులో పోటెత్తిన భక్త జనం

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చిలుకూరు బాలాజీ దేవాలయంలో నేడు మహాద్వారం నుంచి స్వామివారు భక్తులకు దర్శనం కల్పించారు దీంతో భక్తులు పోటేత్తారు.భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 108 ప్రదక్షిణలు నిలిపివేయడంతోపాటు మహాద్వారం (లఘుదర్శనం) నుంచే దర్శనాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు నాలుగు క్యూల ద్వారా భక్తులను అనుమతించనుండగా, ఆలయానికి కిలోమీటరు దూరంలోనే పార్కింగ్ ఏర్పాటు చేశారు. భక్తులు అక్కడి నుంచి కాలినడకన ఆలయానికి రావాల్సి ఉంటుంది.కాగా, కొత్త ఏడాది వేళ నేడు దాదాపు లక్షన్నరమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని అంచనా. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక ట్రిప్పులు నడుపుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు. అలాగే, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 543 ఎంపీ స్థానాల్లో 300 స్థానాల్లో పోటీ!



న్యూఢిల్లీ, మరో మూడు నెలల్లో మొదలయ్యే సార్వత్రిక ఎన్నికల హడావుడి నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. అధికార బీజేపీకి బలమైన సవాలు విసిరే దిశగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే మిత్రపక్షాలతో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసి.. ఈసారి ఎన్నికల్లో అధికారాన్ని సొంతం చేసుకోవాలని తపిస్తున్న కాంగ్రెస్ తాజాగా తాను పోటీ చేసే లోక్ సభ స్థానాలపై ఒక క్లారిటీ వచ్చింది. మొత్తం 543 ఎంపీ స్థానాల్లో తాను 300 స్థానాల్లో పోటీ చేస్తే బాగుంటుంది. దీనికి సంబంధించిన కసరత్తును పూర్తి చేసినట్లుగా చెబుతోంది. మిగిలిన 243 స్థానాలను మిత్రపక్షాలకు విడిచిపెట్టి.. తాను వారితో కలిసి పని చేయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు చెబుతున్నారు. తాము పోటీ చేయమని 243 స్థానాల్లో మిత్రులకు మద్దతు ఇవ్వడానికి ఆ పార్టీ చెబుతోంది. గుజరాత్.. హర్యానా.. హిమాచల్ ప్రదేశ్.. మధ్యప్రదేశ్.. రాజస్థాన్.. ఉత్తరాఖండ్.. ఛత్తీస్ గఢ్.. ఒడిశా.. ఆంధ్రప్రదేవ్.. కర్ణాటక.. అసోం రాష్ట్రాల్లో బీజేపీని.. ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలను ఒంటరిగా ఢీ కొనాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్.. బిహార్.. మహారాష్ట్ర.. పశ్చిమబెంగాల్.. కేరళ.. తమిళనాడు.. జార?ండ్.. ఢిల్లీ.. పంజాబ్.. తెలంగాణలలో మిత్రపక్షాలతో పొత్తు పెట్టుకొని బీజేపీని ఇతర పార్టీలను ఢీ కొనాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉన్నట్లు చెబుతున్నారు. పంపకాలపై కసర్తతు కోసం ఆయా రాష్ట్రాల పార్టీ యూనిట్లతో చర్చించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చినట్లుగా సీట్లు చెబుతున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 52 స్థానాల్లో మాత్రమే విజయం సాధించిన కాంగ్రెస్.. ఈసారి తాను పోటీ చేసే 300 స్థానాల్లో కనీసం సగం సీట్లలో అయినా గెలుస్తానన్న నమ్మకాన్ని కాంగ్రెస్ వ్యక్తం చేస్తోంది. అయితే.. ఆచరణలో ఎంతమేర వర్కువుట్ అవుతుందన్నది ప్రశ్నగా మారింది. గత సార్వత్రిక ఎన్నికల్లో 209 నియోజకవర్గాల్లో రెండోస్థానంలో నిలిచిన కాంగ్రెస్.. ఈ రెండు స్థానాలను కలిపితే 261 స్థానాలు అవతరించాయి. పార్టీ గెలిచే అవకాశం లేని సీట్లలో ఆయా రాష్ట్రాల్లో గత రెండు లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల ఆధారంగా తానుకానీ.. మిత్రపక్షానికి కానీ సీట్లుకేటాయించేలా చేస్తే మంచి ఫలితాన్ని సాధించొచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇండియాలోని మిత్రపక్షాలతో సీట్ల విషయంలో కూటమి పేచీలకు పోకుండా.. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించడం ద్వారా పరస్పర ప్రయోజనం పొందే వీలుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి.. మిత్రపక్షాలు ఎలా రియాక్ట్ అవుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

హైదరాబాద్,వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందారు. సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. డివైడర్‌ను ఢీ కొని ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన పటాన్‌చెరు పట్టణం నోవోపాన్ సమీపంలో జాతీయ రహదారి పై రోడ్ తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..స్కూటీ పై వెళ్తున్న ముగ్గురు విద్యార్థులు డివైడర్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు ఆర్. భరత్ చందర్ (19) పి.నితిన్, (18) అక్కడికక్కడే మృతి చెందగా ఎ.వంశీ (19) తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వంశీని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. వీరంతా సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇకపోతే సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారి వద్ద ముందుగా వెళ్తున్న లారీని అతివేగంగా వచ్చిన కారు వెనుక నుండి ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే

# తెరచుకున్న శబరిమల తలుపులు.. పోటెత్తిన అయ్యప్పలు..

కేరళ:కేరళలోని పతనంతిట్టలోని శబరిమలలో మండల పూజలు పూర్తికావడంతో మూసివేసిన అయ్యప్ప ఆలయాన్ని తిరిగి నేటి తెల్లవారుఝామన మకరవిలక్కు కోసం ఆలయ ద్వారాలను తెరిచారు. కొత్త సంవత్సరం సందర్భంగా జనం పోటెత్తారు. ప్రజలు ఏడాది చివరి రోజున శబరిమల ఆలయానికి తరలివచ్చారు. అయ్యప్ప ఆశీర్వాదం కోసం ప్రజలు క్యూలలో నిలబడి ఎదురుచూస్తున్నారు. తెల్లవారు ఝామున తలుపులు తెరవడంతో భక్తులు స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు..అలాగే జనవరి 13న ప్రసాద శుద్ధక్రియ, 14న బింబ శుద్ధక్రియలను నిర్వహించి, 15న మకరవిలక్కు వేడుకను జరపనున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు వెల్లడించింది. అయితే, గతంలో ఎన్నడూ లేనివిధంగా మండల పూజల సీజన్‌కు భక్తులు పోటెత్తడంతో మకర జ్యోతి సందర్భంగా విర్చువల్ క్యూ టిక్కెట్ల జారీ విషయంలో టీబీడీ కీలక నిర్ణయం తీసుకుంది.జనవరి 14, 15 తేదీల్లో వర్చువల్ క్యూ బుకింగ్‌లను 50,000కి తగ్గించనున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డ్ ప్రెసిడెంట్ పీసీ ప్రశాంత్ చెప్పారు. రెండు రోజులలో ఆలయం



అత్యంత రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా జనవరి 15న మకర జ్యోతి రోజున రద్దీని అదుపులో ఉంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారు టీడీబీ ఛైర్మన్.

## సంపాదకీయం

**మంగళవారం 02-01-2024**

# ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం !

ఈ ఏడాది కూడా ముగించేస్తున్నాం. ఇక వచ్చేది ఎన్నికల నామ సంవత్సరం. ఈ యేడు పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. అయోధ్యలో రామాలయం పూర్తి చేసుకుని సంబాలు చేసుకోబోతున్నాం. ఇకపోతే.. దేశంలో పెద్దగా మాయలు, మంత్రాలు జరగేలదు. యధారాజా తథా ప్రజా అన్నచందంగా సాగింది. దేశం పెద్దగా ఏ రంగంలోనూ అభివృద్దిని చూడలేదు. అయితే ధరలదాడి ఈ యేడాది కూడా సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేసింది. బియ్యం , కూరగాయలు, ఉల్లిపాయల ధరలు అమాంతంగా పెరిగాయి. ధలను కంట్రోల్ చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. ఓ వైపు కుప్పలు తెప్పలుగా ధాన్యం పండుతున్నా...ధరలుమాత్రం అందుబాటులో లేకపోవడం పాలకుల వైఫల్యాలకు పరాకాష్టగా మిగిలింది. పెట్రోల్ గ్యాస్, వంటనూనెల ధరలు దిగిరాలేదు. వ్యవసాయ చట్టాలు రద్దయినా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. దేశంలో వనరులున్నా వాటిని ఉపయోగించు కోవడంలో విఫలం అవుతూనే ఉన్నాం. దిగుమతుల కారణంగా దేశంలో ధరలు తాండవిస్తున్నాయి. రూపాయి మారకం విలువ భారీగా పెరిగింది. దీంతో అమెరికాకు వెళ్లి చదవాలనుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇకపోతే నిరుద్యోగం బాగా పెరిగింది. బిజెపి రాజకీయంగా బలపడింది. కాంగ్‌ఎస్‌లో మాత్రం కొత్త ఆశలు పుట్టుకు వస్తున్నాయి. కా÷–పోట్లకు బాగా కలసివస్తోంది. ఒక్కో సంస్థ వారి ఖాతాల్లో చేరుతోంది. ఆదానీ, అంబానీల సంపద అనూహ్యంగా పెరిగింది. ప్రజల సగటు ఆదాయం పడిపోయింది. ధరలను అదుపుచేసే విషయంలో ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. విద్యా, వైద్య రంగం ఖరీదైన సరకుగా మారింది. అలాగే మాటలగారడీతో మభ్య పెడుతున్న ప్రధాని మోడీపైనా ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. పదేళ్లలో మోదీ సర్కార్ సాధించిన అభివృద్ధిపై ఇప్పటికే చాలా చర్చ జరిగింది. స్మార్ట్ సిటీలనుంచి మేక్ ఇన్ ఇండియాల వరకూ, అవినీతి నుంచి నల్లధనం నిర్మూలన వరకూ, అచ్చేదిన్ నుంచి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ వంటి నినాదాల వరకూ మోదీ అద్భుత ఫలితాలు సాధించి ఉంటే గనుక దేశ పరిస్థితులు మరోలా ఉండేవి. ఇవన్నీ పోయి ఇప్పుడు ఆత్మనిర్భరభారత్ నినాదం వచ్చింది. నినాదాలే తప్ప జనానికి ఒరిగేదేమీ కనిపించడం లేదు. మోడీ నినాదాలపైనా ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లుతోంది. విపక్షపార్టీలన్నీ జతకట్టి ముందుకు సాగినా ఏమీ చేయలేని పరిస్థితికి మోడీ ఎదిగిపోయారు. ఇప్పటికిప్పుడు మోదీ స్థానంలో బిజెపి నుంచి వివిధ పక్షాలు ఆమోదించగలిగిన మరో ప్రత్యామ్నాయ నేత రంగంలోకి వస్తారనే ఆశలులేవు. మోదీ వైఖరి, స్వభావం, కక్షసాధింపు ధోరణి వల్ల ప్రతిపక్షాలే కాదు, స్వపక్షాలు కూడా ఆయనను వ్యక్తిగతంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడింది. మోడీ తీసుకున్న నోట్లరద్దు, జిఎస్టీ నిర్ణయాల వల్ల కలిగిన దుష్పరిణామాలను ప్రజలు ఇంకా అనుభవిస్తుంటే, దాంతో దేశానికి మేలు జరిగిందననే బూటకపు ప్రచారం చేసుకుంటున్నారు. ఇది కూడా ప్రజల్లోనే కాకుండా స్వపక్షంలోనూ వ్యతిరేకత వస్తోంది. అలాగే విపక్షాల్లో అనైక్యత కూడా మోడీకి కలసి వస్తోంది. అలాగే అవి పాలిస్తున్న రాష్ట్రాల్లో కూడా పెద్దగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి కానరావడం లేదు. తెలుగు డబ్బుల పందేరంలో ఆయా రాష్ట్రాల సిఎంలు ఆరితేరారు. ఓట్లను కొల్లగొట్టే మాయజిత్తులపైనే రాజకీయాలు నడుస్తున్నాయి తప్ప అభివృద్ధికి కానరావడం లేదు. కనీసం రోడ్లను కూడా వేయలేని దౌర్భాగ్యంలో ఎపి ప్రభుత్వ పాలకులు ఉన్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ నాయకులు విఫలం కావడం వల్లనే దేశం ఎప్పుడూ అస్థిరంగా మారుతోంది. అత్యధిక మెజారిటీతో బిజెపిని ప్రజలు రెండుసార్లు ఎన్నుకున్నప్పటికీ దేశంలో స్థిరత్వం సాధించడంలో, వివిధ రాష్ట్రాలను, ముఖ్యమంత్రులను, మెప్పించడంలో, అందరికీ ప్రయోజనకరమైన విధానాలను అమలు చేయడంలో మోడీ విఫలం అయ్యారు. ముఖ్యంగా దేశాన్ని ఒకే త్రాటిపైకి తేవడంలో సఫలం కాలేకపోతున్నారు. అందుకు కావల్సిన సామరస్య దృక్పథాన్ని అనుసరించే బదులు ఆధిపత్య ధోరణిని అనుసరిస్తున్నారు. అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులను నాశనం చేయడం లక్ష్యంగా పనులు చేస్తున్నారు. ఉమ్మడి కార్యక్రమం ద్వారా, ఒకే ఎన్నికల గుర్తింపు ద్వారా, ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలన్న సంకల్పం కూడా కానరావడం లేదు. అందుకే విపక్ష శిబిరంలో పెద్దగా కదలికచూపడం లేదు. ఉచిత పథకాలను, డబ్బులు పంపిణీని అభివృద్దిగా చూపుతూ పేదలను పేదలుగా మారుస్తున్నారు. వారికి పనిచేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఉపాధి రంగాలను అభివృద్ధి చేయ లేకపోతున్నారు. నేతల్లో కొత్త ఆలోచనలు రావడం లేదు. మూసపద్దతిలో సాగుతున్న పాలన కారణంగా ఈ నేతలతో నవీన భారత నిర్మాణం అసాధ్యమని చెప్పకతప్పదు. ప్రజలు ఆశిస్తున్న మార్పు కొత్త ఏడాదిలో అయినా కనిపిస్తాయన్న ఆశ లేదు. పాలనలో మార్పు రావాలి. ప్రజలకు డబ్బులు పందేరం చేసి ఓట్లు దండుకునే విధానాలు పోవాలి. ప్రజలు కూడా డబ్బులకు ఆశపడినన్ని రోజులు బతుకులు బాగపడవని గుర్తించాలి. ఓట్లవేటలో దేశాన్ని కుదేలు చేస్తున్నా రాజకీయ పార్టీలకు సమాధి కట్టాలి. ఈ సంవత్సం అంతా ఇక ఎన్నికల సమా సంవత్సరమే. మరోమారు బురిడీ కొట్టించే మాటలకు లొంగితే మరో ఐదేళ్లు బేలగా బతకాల్సిదే.

# నాణ్యమైన విద్యకు కేరాఫ్ జపాన్..

హైదరాబాద్: కెరీర్‌లో మంచి స్థాయిలో నిలదొక్కుకోవాలంటే విద్య అవసరం. అందుకు తగ్గట్టు బోధన మరీ ముఖ్యం. ఇలాంటి అత్యుత్తమ విద్యనందించే దేశాల్లో జపాన్ ఒకటిగా నిలిచింది. ఆసియాలోనే నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. జపాన్‌లో చదివితే జయం మీదేనని అంటున్నారు షిబరా ఇన్ డిగ్రీ' ఆఫ్ టెక్నాలజీ డిప్యూటీ ప్రెసిడెంట్, బోర్డ్ ఆఫ్ కౌన్సెలర్ డాక్టర్ మురళీధర్ మిర్యాల. జపాన్లో సంప్రదాయాలకు భిన్నంగా విద్యాబోధన ఉంటుందని, ప్రాలమ్ బేస్డ్ లెర్నింగ్ అమలులో ఉంటుందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, వరల్డ్ టెక్నాలజీ యూనివర్సిటీ నెట్‌వర్క్ ఆపరేషనల్ బోర్డు ఛైర్మన్‌గా సేవలందించిన మురళీధర్ జపాన్‌లో చదువుకొనే ఔత్సాహికులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. జపాన్‌లో ప్రవేశాల సీజన్ ముగింపు దశకు చేరుకుంది. దరఖాస్తుల స్వీకరణ జనవరిలో ముగియనున్నది. ఈ నేపథ్యంలో మురళీధర్ 'నమస్తే తెలంగాణ'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా జపాన్‌లోని విద్యావిధానం ప్రత్యేకతలు ఆయన మాటల్లోనే...



### ప్రాబ్లమ్ సాల్వింగ్ మెథడ్‌లో బోధన

జపాన్లో బోధన ఉంటుంది. మనల తరగతి గది బోధన అక్కడ ఉండదు. అక్కడంతా పరిశ్రమ ఆధారం కోర్సులను నిర్వహించారు. ప్రాబ్లమ్ బేస్డ్ లెర్నింగ్‌లో విద్యాభ్యాసం కొనసాగుతుంది. ప్రాజెక్ట్, ప్రాక్టీస్ పద్ధతిని కూడా అనుసరించారు. విన్నదానిని మరిచిపోతారు. అదే చూసినది గుర్తుంటుంది. అర్థం చేసుకొంటారు (నేను విన్నది నేను మరచిపోతాను, నేను చూసేది గుర్తుంచుకుంటుంది, నేను ఏమి అర్థం చేసుకున్నాను) అన్న థియరీని జపాన్‌లో ఎక్కువగా అనుసరిస్తారు. జపాన్‌లో 2.3 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. జపాన్‌లో 700కు పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలున్నాయి. ఇటీవలి కాలంలో భారతీయ విద్యార్థులు కూడా చేరుతున్నారు.

### ఫీజులు చాలా తక్కువ

విద్యాసంవత్సరం ఏప్రిల్‌లో మొదలై మార్చితో ముగుస్తుంది. జపాన్‌లో ట్యూషన్ ఫీజులు చాలా తక్కువగా ఉంటాయి. అమెరికాలో ఒక విద్యార్థి ఏడాదికి 10 వేల అమెరికన్ డాలర్లు ఖర్చుచేయాల్సి ఉంటే అదే జపాన్‌లో 5,500 డాలర్లు సరిపోతాయి. జీవన వ్యయం నెలకు రూ.47వేల నుంచి 66వేల వరకు ఉంటుంది. కొన్ని విభాగాలు అండర్ గ్రాడ్యుయేట్ ఇంగ్లీష్ కోర్సులో చేరే వారికి ప్రవేశ పరీక్ష, అడ్మిషన్, మొదటి సెమిస్టర్ ట్యూషన్ ఫీజు మినహాయిస్తున్నారు. ఇక ప్రతిభావంతులకు భోజన షిప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. పలు వర్సిటీలు మొదటి సంవత్సరం విద్యార్థులకు జీవనవ్యయం, ప్రయాణ భత్యం కూడా చెల్లిస్తున్నాయి.

### 93 పైగా ప్లేస్‌మెంట్స్

జపాన్‌లో ప్లేస్‌మెంట్ నిష్పత్తి 93 శాతంగా ఉంది. ప్రత్యేకించి అండర్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన 98.4 శాతం విద్యార్థులు వెంటనే ఉద్యోగాలు పొందుతారు. అదే యూకేలో 15%, అమెరికాలో 24.4%, కొరియాలో 48.2%, చైనాలో 72.2%గా ఉన్నది. జపాన్‌లోని వర్సిటీలు పరిశ్రమలతో సత్సంబంధాలు కలిగి ఉంటాయి. దీని ఫలితంగా అండర్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన వారికి ఉద్యోగాలు వెంటనే లభిస్తాయి. అదే మన దగ్గర ప్లేస్‌మెంట్స్ 50 శాతం మేం చేయడం లేదు.

### పార్టైం వర్క్..

వారానికి 28 గంటలు పార్ట్‌టైం వర్క్ చేసుకోవచ్చు. సెలవు రోజుల్లో 8 గంటల పాటు పనిచేసుకోవచ్చు. దీనికి విద్యాసంస్థ, ఇమ్మిగ్రేషన్ సర్వీస్‌బ్యూరోల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కోర్సుల్లో చేరిన వారికి నిర్ధిష్ట హాజరు శాతం ఉండాలి. హాజరు శాతం తగ్గితే అడ్మిషన్ రద్దు చేస్తారు.

### జపాన్‌లో ఆంగ్ల బోధన తప్పనిసరి

జపాన్‌లో ఇంజినీరింగ్ స్టెమ్ కోర్సులకు డిమాండ్ ఉంది. గతంలో జపాన్ లాంగ్వేజ్ సమస్య ఉండేది. కానిప్పుడు పలు వర్సిటీల్లో ఇంగ్లీష్ విద్యోబోధనను తప్పనిసరి చేశారు. 12కు పైగా వర్సిటీల్లో ఆంగ్ల బోధన అందుబాటులో ఉంది. ఆసియా దేశాలకు చెందిన విద్యార్థులు వారం పాటు జపాన్ విద్యావిధానాన్ని సందర్శించవచ్చు. హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నుంచి 25 మంది విద్యార్థులు జపాన్‌ను సందర్శించి వచ్చా రు. ఇది పూర్తిగా ఉచితం. మొత్తం ఖర్చును జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగమే భరిస్తుంది.

# దళిత నేత ప్రధాని కాగలరా?




న్యూఢిల్లీ,విపక్ష 'ఇండియా' కూటమిలో ప్రధాని అభ్యర్థిత్వంపై చెలరేగిన చిచ్చు కొత్తమలుపు తీసుకునే అవకాశం ఉంది. పిఎం అభ్యర్థిపై నిర్ణయం తీసుకోవడానికి కూటమిలోని కొన్ని పార్టీలు అభిప్రాయపడుతుండగా, ఆ అవసరం లేదని ఎన్‌సిపి ఇతర పక్షాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు సుముఖంగా వున్నట్లు లేదు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రధాని 'ఇండియా' కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేరును టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపాదించడంతో కలకలం రేగింది. తాజాగా స్పందించిన ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ ఎన్నికలకు ముందు పిఎం అభ్యర్థిని ప్రకటించకపోతే ఏమీ కాదంటూ కొట్టిపారేశారు. ఎమర్జెన్సీ తర్వాత 1977లో జరిగిన ఎన్నికల్లోనూ ముందుగా పిఎం అభ్యర్థిని ప్రకటించలేదని, ఎన్నికల తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధాని అయ్యారని ఆయన గుర్తుచేశారు. మార్పు రావాలని ప్రజలు కోరుకుంటే, దానికి అనుగుణంగా వారు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. వాస్తవానికి ఢిల్లీ భేటీకి రెండు రోజుల ముందు ప్రధాని అభ్యర్థిత్వం గురించి ఎన్నికల అనంతరమే నిర్ణయం తీసుకున్నామని స్వయంగా మమతా ప్రకటించారు. అయితే ఆ మరుసటి రోజున ఆమె ఢిల్లీలో కేజ్రీవాల్‌ను కలవగానే ఆమె ధోరణి మారిపోయింది.ఐదు రాష్ట్రాల అసెంబ్లీల లేకుండా ఎన్నికలలో కూటమి భాగస్వామ్య పక్షాలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ఏకపక్షంగా వ్యవహరించేందుకు కారణమైన రాహుల్ గాంధీని ఇరకాటంలో పడేసేందుకు ఈ ప్రతిపాదన తెరపైకి తెచ్చినట్లు తెలిసింది.అదే సమయంలో ఖర్గే పేరును ప్రతిపాదించడం ద్వారా దేశంలో ఇప్పటికే బిజెపి పట్ల విముఖంగా వున్న దళిత వర్గాల ఓట్లను మూకుమ్మడిగా పొందడం ఎత్తుగడని మమత, కేజ్రీవాల్ ప్రతిపాదించారు. అయితే, ఓ దళితుడిని ప్రధానిగా ఎన్నుకునేందుకు దేశంలోనే రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉన్నాయా? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. బిఎస్‌పి మినహా ఈ విషయంలో ఇప్పటి వరకు ఎవ్వరూ సానుకూలంగా స్పందించిన దాఖలాలు లేవు. గతంలో కనీసం నాలుగు సార్లు 'దళిత ప్రధాని' ప్రతిపాదన వచ్చినప్పుడు కీలక రాజకీయ నాయకులు మూకుమ్మడిగా వ్యతిరేకించడం ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. ఆ నాలుగు సార్లు ప్రధాని పదవికి వచ్చిన పేరు బాబు జగ్జీవన్ రామ్ కూడా ఉండటం లేదు. మొదటగా 1975లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎన్నికల చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆమె రాజీనామా చేయాల్సి వచ్చింది.ఆ సమయంలో ఆమె కేబినెట్‌లో సీనియర్ మంత్రి అయిన బాబు జగ్జీవన్ రామ్‌ను 'తాత్కాలిక ప్రధాని'గా చేయాలనే ప్రతిపాదన కాంగ్రెస్ వర్గాల్లో వచ్చింది. అయితే, రాజ్యాంగంలో 'తాత్కాలిక ప్రధాని' అనే అంశం లేదు, ప్రధాని అంటే పూర్తి స్థాయి ప్రధాని కాగలరని భయంతో ఒకసారి ఆ పదవి చేస్తే ఆయనను దింపడం కష్టం కాగలదని అందుకు వ్యతిరేకించిన ఇందిరాగాంధీ ఏకంగా ఎమర్జెన్సీని విధించారు. ఆ తర్వాత 1977లో మొదటిసారి కాంగ్రెస్ ఓటమి చెందింది, జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు సుమారు 300 మంది ఎంపీలున్న ఆ పార్టీలో మాజీ లోక్ దళ్, మాజీ జనసంఘ్ పార్టీలకు చెందిన 200 మంది వరకు జగ్జీవన్ రామ్ పేరును ప్రతిపాదించారు. అయితే నాడు పెద్దరికం చేసిన జయప్రకాశ్ నారాయణ్, జెబి కృపాలిని ఎంపీల అభిప్రాయాలను వ్యక్తిగతంగా సేకరించిన పేరుతో కేవలం 35 మంది ఎంపీలున్న మొరార్జి దేశాయ్ పేరును ప్రకటించారు.ఆనాడు జగ్జీవన్ రామన్‌ను ప్రధానిగా చేస్తే పూర్తి కాలం ఆ ప్రభుత్వం మనుగడ సాగించి ఉండెడిది అనడంలో సందేహం లేదు. ఆ సందర్భంగా 'భారత దేశంలో ఓ దళిత ప్రధాని కావడం అసంభవం' అంటూ జగ్జీవన్ రామ్ తన అసంతృప్తిని బయటపెట్టారు.ఇప్పటికి కూడా పరిస్థితులలో పెద్దగా మార్పు కనబడటం లేదు. తిరిగి 1979లో అవిశ్వాస తీర్మానంతో మొరార్జి దేశాయ్ ప్రభుత్వం పడిపోయినప్పుడు మరోసారి జనతా పార్టీ జగ్జీవన్ రామ్‌ను ప్రధానిగా ప్రతిపాదించారు. కానీ నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి వ్యక్తిగత రాగద్వేషాలను దృష్టిలో ఉంచుకొని మెజారిటీ లేని చరణ్ సింగ్‌ను ప్రధానిగా ఎంపిక చేయడం, ఆ ప్రభుత్వం పార్లమెంట్ ముఖం చూడలేకపోవడం.తిరిగి 1980లో జరిగిన లోక్‌సభ ఎన్నికలు దేశ చరిత్రలో మొదటిసారిగా 'ఎవ్వరు ప్రధాని?' అనే అంశంపై జరిగింది. 'దళిత ప్రధానిని ఎన్నుకోండి' అంటూ జనతా పార్టీ ప్రజల ముందుకు వెళ్ళింది. కానీ ఫలితం లేకపోయింది. ఆ తర్వాత ఏ పార్టీ కూడా దళిత ప్రధాని తెరపైకి తీసుకోలేదు.తమ పార్టీ మైనారిటీ, దళిత, గిరిజన వర్గాలకు రాష్ట్రపతి పదవులు కల్పించామని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ సహితం 'దళిత ప్రధాని' అనలేరు. ప్రధాన మంత్రి పదవి ఇవ్వకపోయే, కనీసం అధికారంలో వున్న ఏ రాజకీయ పార్టీ కూడా దళితుడిని తమ పార్టీ అధ్యక్షునిగా చేసే సాహసం చేయలేకపోతోంది. మొదటిసారిగా 60వ దశకంలో ఇందిరా గాంధీ దామోదరం సంజీవయ్య ను దేశంలో మొదటిసారి దళిత ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌లో చేస్తే, నాటి కాంగ్రెస్ పార్టీలోని పెత్తందారీ వర్గాలను ఆయన గద్దె దించే వరకు నిద్ర పోలేదు.ఆయనను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఆమె చేసిన సొంత పార్టీ వారే సహాయ నిరాకరణ కావాలి.మూడున్నర దశాబ్దాల అనంతరం ప్రధానిగా వాజపేయి బిజెపి అధ్యక్షునిగా బంగారు లక్ష్మణ్‌ను అధ్యక్షునిగా చేస్తే ఆయన కూడా సొంత పార్టీ వారి నుండే సహాయ నిరాకరణను ఎదుర్కొన్నారు. దామోదరం సంజీవయ్య, బంగారు లక్ష్మణ్‌లపై సొంతపార్టీ వారే కుట్ర పూరితంగా 'అవినీతి ఆరోపణలు' చేరి వారిని అపఖ్యాతి పాలు చేశారు. దళిత నేతలుగా సొంత పార్టీ నేతల నుండే 'వివక్ష'కు సిద్ధమయ్యారు. ఇందిరా గాంధీ, వాజపేయి వంటి బలమైన నేతలు అండగా వున్నప్పటికీ సంజీవయ్య, లక్ష్మణ్ ఎదురీతకు గురవాల్సి వచ్చింది. అందుకనే ఓ దళితుడిని ప్రధానిగా అంగీకరించేందుకు భారతీయ సమాజం ఇంకా సిద్ధంగా లేదని స్పష్టం చేసింది. సమీప భవిష్యత్తులో సహితం అటువంటి అవకాశం కనిపించడం లేదు. కనీసం కేంద్ర మంత్రి వర్గంలో హోం, రక్షణ వంటి మంత్రిత్వ శాఖలు కొన్ని సందర్భాలలో లభించినా కీలకమైన ఆర్థిక శాఖ ఇప్పటి వరకు దళిత నేతలకు లభించలేదు. ప్రస్తుత కేంద్ర మంత్రివర్గంలో కీలకమైన మంత్రిత్వ శాఖలలో ఒక దళితుడు కూడా లేరు. అందుకనే ఇప్పుడు 'ఇండియా' కూటమిలో 'దళిత్ ప్రధాని' రావడం కోసం మమత, కేజ్రీవాల్ తరపైకి తీసుకురావడం వెనుక వ్యక్తిగతంగా ఖర్గే పేరును ప్రతిపాదించే అవకాశం ఉంది. దేశంలోని దళిత వర్గాలను ఆకట్టుకోవాలంటే ఎత్తుగడ కావచ్చు. నిజానికి ఖర్గే సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడూ 'ఓ దళిత నేత'గా ముద్ర వేసుకునే ప్రయత్నం చేయలేదు.అందువల్ల ఆయన కర్ణాటక వెలుపల దళిత వర్గాలలో పెద్దగా ఉండకపోవచ్చు. ఎవ్వరూ తమను తాము ప్రధాని అభ్యర్థిగా చెప్పుకొనే ప్రయత్నం బహిరంగంగా చేయకపోయినప్పటికీ 'ఇండియా' కూటమిలో అనేక నాయకులలో అనేక ఆశలు ఉన్నాయి. ఖర్గే పేరు ప్రతిపాదనపై బీహార్ సిఎం, జెడియు నేత నితీష్ కుమార్, ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీరిద్దరూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారని సంబంధిత వర్గాలు తెలిపాయి. నితీశ్‌ను పిఎం అభ్యర్థిగా గుర్తించూ బీహార్‌లో పలు చోట్ల పోస్టర్లు కూడా వెలిశాయి.ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలోనే 'ఇండియా' కూటమిలో విభేదాలు బయటపడ్డాయి. కూటమిలో పార్టీలు ప్రత్యేకంగా పోటీ చేశాయి. కాంగ్రెస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్పీ, ఆప్ ఇతర పార్టీలు పోటీగా అభ్యర్థులను దింపాయి. సీట్ల పంపకం విషయంలో కాంగ్రెస్ మిత్రద్రోహానికి ఆరోపించిన అఖిలేశ్ యాదవ్ పార్టీ మధ్యప్రదేశ్‌లో సొంతంగా బరిలోకి దిగింది. అయితే, ఖర్గే పేరు జాతీయ స్థాయిలో దళిత వర్గాలపై తగిన ప్రభావం చూపకపోయినా ఇప్పటికే బిజెపి బలహీనంగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి దూసుకుపోయే అవకాశం ఉంటుంది.ఇప్పటివరకు దక్షిణాది నుండి దేవెగౌడ, పివి నరసింహారావులు మాత్రమే ప్రధాని పదవిని సాధించగలిగారు. పైగా, అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని చెబుతూ ఉండటంతో ఖర్గేను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించే 'ఇండియా' కూటమికి 2024 ఎన్నికలలో కొంత సానుకూలత ఏర్పడవచ్చు. అయితే, ప్రధాని పదవికి ప్రముఖతో నరేంద్ర మోడీతో వ్యక్తిగతంగా పోటీపడగల నేతలు ఎవ్వరూ ఇప్పుడు దేశంలో లేరని చెప్పవచ్చు.

# మేం చేసిన మంచి పనులను ఆదరించాలి

నిజామాబాద్,తెలంగాణ వ్యవసాయ విధానం, వ్యవసాయ పథకాలు దేశానికి ఆద్శంగా నిలిచాయని, కాళేశ్వరంతో ప్రయోజనాలను తక్కువ చేసిచూపడం సరికాదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఆస్తులను పెంచి ఇచ్చిన గనత కెసిఆర్‌దని అన్నారు.వ్యవసాయాభివృద్ధిపై కెసిఆర్‌కు ఉన్న విజన్ మరెవరికీ లేదన్నారు. అందుకు తెలంగాణ వ్యవసాయాభివృద్ధి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. దేశంలో నీటినరులు, అద్భుతమైన సారవంతమైన నేలలు ఉన్నాయని, వాటిలో బంగారు పంటలు పండించ వచ్చన్నారు. కానీ కెసిఆర్ లాంటి దమ్మున్న లీడర్ మాత్రమే అది చేయగలడని తెలంగాణలో నిరూపించారని అన్నారు. తెలంగాణలో నీటివనరులను సక్రమంగా వినయోగించడంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా కృషి చేసిందన్నారు. మిషన్ కాకతీయతో గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి జరిగిందన్నారు. చెక్‌డ్యామ్‌లతో నీటికి అడ్డుకట్ట వేసారని అన్నారు. ఇంకా జరగాల్సిన అనేక ప్రాజెక్టులు పూర్తిదశలో ఉన్నాయన్నారు. అయితే కొత్త ప్రభుత్వం కేవలం అభివృద్విని మాత్రమే గుర్తించాలని అన్నారు. కక్షసాధింపు ధోరణి సరికాదాని అన్నాడు. కాళేశ్వరం కావచ్చు..మిషన్ భగీరథ కావచ్చు..చేసిన అభివృద్దిని తక్కువచేసే ప్రయత్నాలు సరికాదన్నారు. ఇవన్నీకూడా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చేవే అని అన్నారు. నీటివనరులను సక్రమ వినియోగం విషయంలో బిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్లిందని అన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం రైతులకు వరం లాంటిదని అన్నారు. అలాగే రైతులు ఏ కారణం చేత మరణించినా అండగా నిలిచేలా రైతుబీమా కొనసాగిన్నారు. దేశవ్యాప్తంగా దీనిని అమలు చేస్తే రైతులకు భరోసా దక్కుతుందన్నారు. ఇంత గొప్ప పథకం ద్వారా లబ్దిపొందుతున్న తెలంగాణ రైతులు కెసిఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. నీటితీరువాను రద్దు చేయడం కూడా తెలంగాణలో మాత్రమే జరిగిందన్నారు. సమగ్ర నీటి విధానం అమలయితే దేశంలోని రైతులు ప్రపంచానికి అన్నం పెడతారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల కష్టాలను తీర్చే దిశగా పని చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానాల మేరకు నడుచుకునే మక్కు ఉందని అయితేబురదజల్లే ప్రయత్నాలు సరికాదన్నారు. తమకన్నా గొప్పగా చేసి ప్రజలతో భేష్ అనిపించుకోవాలని వేముల సూచించారు. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలనే ఆలోచన ఎవరికీ రాలేదు. కేసీఆర్‌కు అంతటి గొప్ప ఆలోచన వచ్చిందన్నారు. దీనిని కాపీకొట్టిన మోడీ కూడా పిఎం కిసాన్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, పుష్కలమైన సాగునీరు, మద్దతు ధరకు పంటల కొనుగోలు, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ ఇలా అన్నీ కేవలం తెలంగాణలో మాత్రమే అమలయిన కార్యక్రమాలన్నారు. కెసిఆర్ దూరదృష్టితో నీటివనరులను అభివృద్ధి చేయడంతో భూగర్భ జలాలలు కూడా బాగా పెరిగాయన్నారు. తెలంగాణ మాడల్‌ను దేశానికి పరిచయం చేసిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకు సాగాలని, ముందు వాటి సంగతి చూడాలని అన్నారు. మరింతగా అభివృద్ధి, సంక్షేమం చేసి చూపాలన్నారు. తాము చేసిన మంచి పనులను కొనసాగిస్తే మంచిదన్నారు.

# కొత్త వేరియంట్‌తో అప్రమత్తత అవసం

న్యూఢిల్లీ,దేశంలో ఇప్పటికైతే ప్రమాదం లేదు. కొత్త వేరియంట్ జెఎన్–1 వన్ విస్తరిస్తున్న వేళ..పార్టీలు, పండగల్లో అప్రమత్తంగా ఉండడం అవసరం. ఏమీకాదులేదని అనుకుంటే.. భరోసాగా ఉంటామంటే కుదరదు. గతానుభవాలతో ప్రజలు ఎవరికి వారు జాగ్రత్తలు పాటించాల్సిందే. వచ్చే కొన్ని రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కరోనా కేసులు పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. కొవిడ్ కేసులు ఉధృతమవుతున్నా.. ఈ సంఖ్య తక్కువే అయినా గత ప్రమాద కాలాన్ని గుర్తించాలి. కొత్త వేరియంట్ భయాల నేపథ్యంలో ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కాపాడేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలి. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత పటిష్టంగా కార్యాచరణ చేయాలి. పేదలకు ఆహారధాన్యాలతో పాటు, వైద్యం కోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు పనులు లేకుంటే..బయటకు వెళ్లకుంటే వచ్చే పరిస్థితి ఇదే. మరోమారు లాక్‌డౌన్ ఆందోళనలు అప్పుడే ప్రచారం అవుతున్నాయి. పలు నివేదికలు చాలా ప్రమాదకరమైన వేరియంట్ ఏమికాదనీ, వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగిపై ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొంటున్నాయి. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తి అత్యంత వేగంగా కొనసాగుతోది. దీంతో కొత్త కరోనా వైరస్ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.ఈ అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో దేశంలో మరోమారు ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కొత్త వేరియంట్‌కు అనుగుణంగా ఔషధాలను సిద్ధం చేయాలి. ఆక్సిజన్ సిలిండర్లను సిద్దం చేయాలి. ప్రజలకు ధనరూపంలో కూడా అసవరమైన చర్యలకు ఉపక్రమించాలి. రాష్ట్రాలతో కలసి సమన్వయంతో ముందుకు సాగాలి. కేవలం హెచ్చరికలు చేసి ఊరుకుంటే సరిపోదు. పండగలు వస్తున్నందున ..న్యూ ఇయర్ వేడుకల సందర్భంలోనూ అప్రమత్తంగా ఉండేలా ఆంక్షలు విధించాలి. విచ్చలవిడిగా ప్రజలు గుమిగూడకుండా చేయాలి. ప్రజలను నిరంతరం చైతన్యం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలి. అప్పుడే ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకోగలం. అలాగే ప్రజలు కూడా ఎవరికి వారు జాగ్రత్తలు పాటిస్తేనే వ్యాప్తి జరగదని గు÷–తించాలి. కరోనా వైరస్ కొత్త రూపాలను సంతరించుకుంటూ వేరియంట్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా అందుకు తగ్గట్లుగా మన శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పౌష్టికాహారంతో పాటు, జాగ్రత్తలు కూడా అవసరమేనని అన్నారు. దీని కారణంగా, కరోనా కారణంగా మరణాల సంఖ్య రోగుల ఆసుపత్రిలో చేరే సంఖ్యలను కూడా తగ్గిస్తుందని స్పష్టం చేశారు. వేగంగా పెరుగుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత కొత్త స్థాయిలకు చేరుకోలేదన్నారు. అదే సమయంలో, చాలా మంది తేలికపాటి చికిత్సతో కోలుకుంటున్నారని అన్నారు. వ్యాక్సిన్‌లు రక్షణగా ఉన్నాయని నిరూపిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్ అవసరం పెరగడం లేదు. ఇది శుభసూచకమని తెలిపారు.

## జనవరి 4 నుంచి టీడీపీ బీసి ప్రచార యాత్ర

అమరావతి, ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ అన్ని వ్యూహాలను సిద్ధం చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పార్టీకి దూరమైన వర్గాలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. బీసీలను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం వివరాలు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని నారా లోకేశ్ విమర్శించారు. వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. అందుకే ఆయావర్గాల్లో చైతన్యం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జనవరి 4 నుంచి జయహో బీసీ కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించింది. ఈ కార్యక్రమం 2 నెలలపాటు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం తొలి విడతలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల్లో జరుగుతుందని లోకేశ్ తెలిపారు.

# షర్మిలతో సంధికి వైసీపీ యత్నాలు?



అమరావతి,ఏపీలో కొత్త ఏడాదిలో కొత్త రాజకీయాలు మొదలు కానున్నాయా అంటే అందరూ అవుననే ముక్తకంఠంతో చెబుతున్నారు. వచ్చే ఏడాది ఏపీలోఅసెంబ్లీ ఎన్నికలతో పాటే లోక్ సభ ఎన్నికలూ జరగనున్నాయి. ఈ ఎన్నికలకు జనవరి నుండే సిద్ధం కానున్నాయి. ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉండగా.. జనవరిలో దాదాపుగా అన్ని పార్టీల అభ్యర్థులను ప్రకటించనున్నారు. అయితే, ఏపీలో అధికార పార్టీ వైసీపీ ఒకవైపు, ప్రతిపక్షంలో తెలుగుదేశం.జనసేన మరో వైపు బరిలో నిలవగా.. కాంగ్రెస్ కూడా పోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం జగన్ సోదరి షర్మిలకు ఏపీ కాంగ్రెస్ కీలక బాధ్యతలు అప్పగించడం దాదాపు ఖరారైంది. జనవరి మొదటి వారంలోనే షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం దాదాపు ఖరారైపోయింది. షర్మిల గూటికి చేరిన తరువాత ఏపీ రాజకీయాలు కీలక మలుపు తిరగడానికి కాంగ్రెస్ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు తీసుకుంటే వైసీపీ భారీ స్థాయిలో వలసలు ఉంటాయని చెబుతున్నారు.షర్మిల అన్న జగన్ తో విభేదించి తెలంగాణలో వేరు కుంపటి పెట్టుకున్నారు. అయితే తెలంగాణలో వైసీపీ లేకపోవడంతో ఇన్నాళ్లు ఆమె తెలంగాణ రాజకీయాల్లో ఉన్నా జగన్ కు పెద్దగా నష్టం పోయింది. కానీ, ఆమె ఏపీకి వస్తే జగన్ కు భారీ డ్యామేజ్ జరగడం ఖాయం. దీనికి తీరని నష్టంగా విశ్లేషణలు సాగుతున్నాయి. అంతేకాదు, ఒకే రాష్ట్రంలో రెండు వేరువేరు పార్టీలలో ఉంటూ.. అన్నా చెల్లెలు ఎదురు నిలిచి రాజకీయ పోరాటం చేసుకుంటే ఖచ్చితంగా అది జగన్ ప్రతిష్టకు మసకబారుతుందని అంటున్నారు. పైగా షర్మిల తన రాజకీయ ప్రయాణంలో జగన్ పై సూటిగా విమర్శలకు దిగితే వైఎస్ కుటుంబంలో వివాదాలు కూడా బహిర్గతం కావడం ఖాయం. ఇవన్నీ రానున్న ఎన్నికలలో వైసీపీకి ఘోర ఓటమికి కారణం కావడమే కాకుండా.. జగన్ ను రాజకీయంగా ఇబ్బందులకు గురి చేయడం ఖాయం. ఈ నేపథ్యంలో దీనిని దృష్టిలో పెట్టుకునే షర్మిల కోసం జగన్ అండ్ కో రాయబారాలు మొదలుపెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వైసీపీలోకి తిరిగి షర్మిలను తీసుకుని వచ్చేందుకు చర్చలు జరుగుతున్నాయనే వార్త వైరల్ అవుతోంది. వైఎస్ కుటుంబానికి సంబంధించిన పెద్ద ఒకరు వైసీపీ తరపున షర్మిలతో సంప్రదింపులు జరుపుతున్నారు. షర్మిలకు ఏం కావాలి? ఆమె ఆలోచనలు ఏంటి? ఆమె డిమాండ్లు ఏంటి? అన్నది తెలుసు మళ్ళీ అన్న జగన్ తో రాజీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్తున్నారు. ఏది ఏమైనా ఆమెను తిరిగి వైసీపీలోకి తీసుకొచ్చే బాధ్యత కూడా సదరు రాయబారే తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. అంతేకాదు, వైసీపీ నుండి కడప ఎంపీగా షర్మిలను పోటీ చేయడానికి కూడా వైసీపీ హై కమాండ్ సుముఖంగా ఉందని, ఆమె రాజకీయ ఆకాంక్షలను నెరవేర్చడం, ఆస్తులకు సంబంధించిన విషయాలు కూడా సానుకూలంగా నిలుపుకున్న షర్మిలతో సంధికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈ ప్రచారంలో నిజమెంత అన్నది తెలియాల్సి ఉంది. ఎందుకంటే జగన్ నైజం తెలిసిన వారెవరూ ఆయన అంత సులభంగా రాజీకి వచ్చే మనిషి కాదనే అంటారు. అదే విధంగా షర్మిలకు కూడా అన్న జగన్ తో రాజీకి వచ్చే అవకాశాలు లేవనీ, తెలంగాణలో అడుగడుగునా ఇబ్బందులు సృష్టించడమే కాకుండా, షర్మిలకు ఆర్థికంగా ఇసుమంతైనా సహకరించకుండా జగన్ చేశారనీ, అందుకే ఆమె ఏపీకి వచ్చి అన్నతో తలపడేందుకు సిద్ధమయ్యారనీ అంటున్నారు. కనుక షర్మిల అన్నతో రాజీపడే అవకాశాలు మృగ్యమని అంటున్నారు. అసలు ఈ ప్రచారాన్ని జగన్ అభిమానులే సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఉంటే ఈ ప్రచారం నిజమై.. మళ్ళీ అన్నా చెల్లెల్లు ఒక్కటి రనేందుకు ఉన్న ఏకైక పాజిటివిటీ ఏదైనా ఉందంటే అది తల్లి విజయమ్మ మాత్రమే. ఎంతైనా తల్లి కదా మళ్ళీ అన్నా చెల్లెల్లు కలిస్తారంటే తల్లిగా ఆమె పాత్ర ఆమె నిర్వర్తిస్తారు. ఇద్దరినీ ఉన్నతంగా చూడాలన్నదే ఆమె కోరిక కనుక ఆ అవకాశం వస్తే విజయమ్మ ఇందులో కీలకం కానున్నారు. కానీ, జగన్ అంత సులభంగా కరుగుతారా? ఒకేవేళ చెల్లే కదా అని జగన్ తగ్గినా.. వదిన భారతి అందుకు ఒప్పుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# త్రిశంకుస్వర్గంలో మెట్రో విస్తరణ..



హైదరాబాద్ : హైదరాబాద్ మహా నగరం చుట్టూ మణిహారంలా మారుతుందనుకున్న మెట్రో విస్తరణ ప్రాజెక్టు ఇప్పుడు త్రిశంకుస్వర్గంలో కుప్పకూలింది. కేసీఆర్ ప్రభుత్వం ఆమోదించిన విస్తరణ ప్రాజెక్టు ప్రకారం ముందుకుపోలేక.. కొత్తగా వచ్చిన రేవంత్ ప్రభుత్వం నిర్ణయంతో విస్తరణ ప్రాజెక్టుపై ఉన్నపళంగా వెనక్కి తగ్గలేక... కొత్త ప్రతిపాదనపై పరుగులు పెట్టలేక... హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) తర్జనభర్జన పడుతున్నది. ముఖ్యంగా టెండర్ల దశను పూర్తి చేసుకున్న ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టును రేవంత్ ప్రభుత్వం రద్దు చేయడంతో ఆ చిక్కుముళ్లను విప్పుకునేందుకు అధికారులు కిందా మీదా పడుతున్నారు.కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెట్రో విస్తరణ ప్రాజెక్టును రూపొందించింది. ప్రస్తుత 69 కిల్లుసహా సమారు 415 మెట్రో విస్తరణ ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం. గతంలోనే రూ.6,250 కోట్లతో 31 కిలోమీటర్ల ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి, టెండర్ల ప్రక్రియ కూడా చేపట్టారు. ఎల్అండ్‌టీ, ఎన్‌సీసీ రెండు సంస్థలు ముందుకు రాగా.. ఏజెన్సీ ఎంపిక పూర్తి కాలేదు. ఈ విధంగా కొత్తగా వచ్చిన రేవంత్ సర్కారు ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టును రద్దు చేసింది. ఆయా ప్రాజెక్టులపై హెచ్ఎంఆర్ఎల్ కొన్ని అడుగులు ముందుకు వేసిన దరిమిలా మళ్లీ వెనక్కి రావాలంటే పాలన, న్యాయపరంగా కొన్ని రకాల చర్యలు తప్పవు.

ప్రధానంగా అడ్డంకులు ఇవే..

ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6,250 కోట్లు కాగా, ఇందులో ప్రాజెక్టు నిర్మాణం రూ.5,688 కోట్ల వరకు అవుతున్నందున ఆ మేరకే టెండర్లు పిలిచారు. మిగిలిన మొత్తంలో రూ.100 కోట్ల వరకు థర్డ్‌పార్టీ పరిశీలనకు కేటాయించారు. సిస్ట్రా కన్సార్టియం ఎంపిక కాగా%ా% ఆ సంస్థ హెచ్ఎంఆర్ఎల్ కార్యాలయ భవనంలో తన వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఇప్పుడు ఆ సంస్థతో ఒప్పందాన్ని తెగతెంపులు చేసుకోవాలంటే ఎలా అంటే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఎయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్ ప్రదేశంలో చదివింది, పనులు దక్కించుకున్న ఏజెన్సీకి అప్పగించాల్సి ఉంటుంది. అందుకే కొంతమేర పనులు చేయగా.. మిగిలిన పనులకు టెండర్లు పిలిచారు. ఇప్పుడు వాట రద్దు చేసుకొని, పనుల నిర్మాణం ఉపసంహరించుకోవాల్సి ఉన్నది.

మెట్రో విస్తరణ ప్రాజెక్టులో భాగంగా 278 మెట్రో కోసం నాలుగు ప్యాకేజీలుగా హెచ్ఎంఆర్ఎల్ సర్వే, డీపీఆర్ కోసం సుమారు రూ.10.69 కోట్లతో టెండర్ల ప్రక్రియ నిర్వహించి, పూర్తి చేసింది. ఈ మేరకు సిస్ట్రా, ఆర్వీ కన్సల్టెన్సీల ఎంపిక కూడా పూర్తయింది. తాజా ప్రభుత్వ ప్రాధాన్యతలో ఇవి లేకపోవడంతో కన్సల్టెన్సీలతో ఈ ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకోవాల్సి ఉంది.

చిక్కుముళ్లు విప్పుకొని కొత్త ప్రతిపాదనల వైపు

రేవంత్ ప్రభుత్వం గత ప్రాజెక్టులను కాకుండా పాతబస్తీ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది. సర్వే చేయవలసి ఉంది. గతంలో అడుగుల తాలూకు చిక్కుముళ్లను విప్పితే తప్ప హెచ్ఎంఆర్ఎల్ సాఫీగా ముందుకుపోలేని పరిస్థితి ఉంది. ఆ తర్వాతనే రేవంత్‌రెడ్డి ఆదేశాలినట్టుగా, జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి ఫలక్‌నుమా మీదుగా చాంద్రాయణగుట్ట, నాగోల్ నుంచి ఎల్బీనగర్ సీఎం మీదుగా చంద్రాయణగుట్ట వరకు మెట్రో మార్గాల ఏర్పాటుకు సర్వే చేయాల్సి ఉంది. అనంతరం చాంద్రాయణగుట్ట నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో మార్గాన్ని ఏర్పాటు చేయడంలో రెండు మార్గాల్లో ప్రతిపాదన ఉన్నది.చాంద్రాయణగుట్ట నుంచి మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, పీ7 రోడ్డు మీదుగా విమానాశ్రయం వరకు సుమారు 13 కిలోమీటర్లు.. బార్కాస్, పహాడీషరీఫ్, శ్రీశైలం రోడ్డు మీదుగా విమానాశ్రయం వరకు దాదాపు 17 ప్రతిపాదన మార్గాలు.. ఇలా మొత్తం నాలుగు మార్గాలపై సర్వే చేసి, డీపీఆర్ రూపొందించాల్సి ఉంది. దాదాపు 50 వరకు వచ్చే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో 278 స్థానాలకు ఎంపిక చేసిన కన్సల్టెన్సీలతో ఈ సర్వే చేయించాలా? అందుకు వాళ్లు అంగీకరిస్తారా? లేదా గతంలో వాటిని రద్దు చేసుకొని, వీటి కోసం ప్రత్యేకంగా కన్సల్టెన్సీల ఎంపిక చేపట్టాలా? ఇలా అనేక సందేహాల మధ్య హెచ్ఎంఆర్ఎల్ అధికారులు తేల్చుకోలేకపోతున్నట్లు తెలిసింది.

# రాష్ట్రం గజగజ..పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్: తెలంగాణలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రెండు రోజుల క్రితంతో పోలిస్తే శనివారం, ఆదివారం రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పది డిగ్రీల దిగువకు పడిపోయాయి. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉందని వాతావరణశాఖ అధి కారులు తెలిపారు. చలికి తోడుగా భారీ పొగ మంచు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో రెండ్రోజుల పాటు రాష్ట్రంలో చలిపులి పంజా విసురుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో (10.7), కొమురం భీం ఆసిఫాబాద్ (11.2), మంచిర్యాల (13.6), నిర్మల్ (12.8), భద్రాద్రి కొత్తగూడెం (14.6), ఖమ్మం (14.9), రంగారెడ్డి (10.4), హైదరాబాద్ (14.4), మేడ్చల్ మల్కాజిగిరి (12.5), వికారాబాద్ (12.0), సంగారెడ్డి (12.1), మెదక్ (12.4), మహబూబ్‌నగర్‌లో (12.2), నాగర్‌కర్నూల్‌లో (11.7), రాజన్న సిరిసిల్లలో (12.7), యాదాద్రి భువనగిరి



(12.8), జనగాంలో (13.6), నారాయణపేట (14.2), ములుగు (14.5), వనపర్తి (14.8), జోగులాంబ గద్వాల్ (15.2), సూర్యాపేట (16.1) జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఉదయం వేళల్లో ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పొగమంచు కారణంగా వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అధికారులు సూచించారు.

# భారీగా తగ్గిన ధాన్యం కొనుగోళ్లు..



హైదరాబాద్,రాష్ట్రంలో వానకాలం సీజన్ (2023-24) ధాన్యం కొనుగోళ్లు భారీగా తగ్గాయి. ఈ సీజన్‌లో పౌరసరఫరాల శాఖ ఇప్పటివరకు 44 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. నిరుడు ఇదే సమయానికి దాదాపు 60 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సీజన్ ముగిసేనాటికి 64.30 లక్షల టన్నులు కొనుగోలు చేయడం విశేషం. రాబోయే రోజుల్లో మరో 5 లక్షల టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని. దీంతో ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు 50 లక్షల టన్నులకే పరిమితం అవుతాయనే అంచనాలు ఉన్నాయి. గత సంవత్సరంతో పోల్చితే ఈసారి ధాన్యం కొనుగోళ్లు దాదాపు 14-15 లక్షల టన్నులు తక్కువగా ఉంటాయని. ఈ ఏడాది ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు అధికమొత్తంలో ధాన్యం కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని పౌరసరఫరాల శాఖ అధికారులు. అక్టోబర్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించిన పౌరసరఫరాల సంస్థ.. ఇప్పటివరకు ఎనిమిది లక్షల మంది రైతుల నుంచి సుమారు రూ. 9,500 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఇప్పటికే రూ.8,500 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయగా మరో రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం.

రికార్డు వరి సాగు.. అయినా తగ్గిన కొనుగోళ్లు

వాస్తవం ఈ వానకాలంలో ఆల్‌టైం రికార్డు స్థాయిలో వరి సాగింది. 65 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. దీని ప్రకారం సుమారు 1.4 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో సగం ధాన్యం మిల్లర్లు, ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేస్తారని, మరికొంత ధాన్యాన్ని రైతులు తమ వద్దే నిల్వ చేసుకుంటారని భావించిన పౌరసరఫరాల సంస్థ.. దాదాపు 70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి వస్తుందని అంచనా వేసింది. కానీ దీనికి విరుద్ధంగా ఇది 50 లక్షల టన్నుల వద్ద ఆగిపోతుండటం.

మిల్లర్ల కొనుగోలు జోరు

ఈ సీజన్‌లో ఉత్పత్తి అయిన ధాన్యంలో ఎక్కువ మిల్లర్లు కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. సాధారణంగా వానకాలం సీజన్‌లో దాదాపు 40 లక్షల టన్నుల వరకు మిల్లర్లు, ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేస్తారు. ఈసారి దాదాపు 70 లక్షల టన్నుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేసిన సమాచారం. దీని వెనుక ఆసక్తికర కారణం కనిపిస్తోంది. గతంలో పౌరసరఫరాల సంస్థ సీఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యంలో సుమారు 30 లక్షల టన్నులు మిల్లర్ల వద్ద ఉన్నది. ఈ ధాన్యాన్ని మిల్లర్లు సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లు తెలిసింది. దీంతో ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్‌ను సమకూర్చేందుకు రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసినట్టు సమాచారం. ఒకవేళ ఇప్పుడు కొనుగోలు చేయలేని పక్షంలో ప్రభుత్వం నుంచి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున గ్రహింపుతో మిల్లర్లు పోటీపడి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారు.

# వికసిత్ భారత్ స్ఫూర్తిని కొనసాగిద్దాం



న్యూఢిల్లీ: దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది దేశం ఎన్నో ఘనతలను సాధించిందని గుర్తు చేశారు.2023లో దేశంలో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలిందని, దాన్ని కొత్త సంవత్సరంలోను కొనసాగిద్దామన్నారు. ఆదివారం ప్రసారమైన 2023 చిట్ట చివరి మన్ కీ బాత్‌లో భాగంగా ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ప్రధాని గుర్తు చేశారు. సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న మహిళా బిల్లుకు ఈ సంవత్సరంలోనే ఆమోదం లభించిందని గుర్తు చేశారు.భారత్ అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. దీనిపై దేశ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ లేఖలు రాస్తున్నారని తెలిపారు. ప్రతిష్ఠాత్మక జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించామన్నారు.ప్రస్తుతం భారత్‌లోని ప్రతిప్రాంతంఎంతో ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు. దేశ ప్రజల్లో వికాస. స్వయం సమృద్ధి భారత్ స్ఫూర్తి రగిలిందన్నారు. 2024లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ ఏడాది 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు దక్కడంతో దేశమంతా ఉర్రూతలూగిందని మోడీ అన్నారు. ' ఎలిఫెంట్ విస్పరర్స్'కూ ప్రతిష్ఠాత్మక అవార్డు రావడంతో భారతీయుల ప్రతిభ వెలుగు చూసిందని వ్యాఖ్యానించారు.2023లలో భారతీయుల సృజనాత్మకత యావత్ ప్రపంచం వీక్షించిందని తెలిపారు.ఈ ఏడాది మన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనచూపారని కొనియాడారు. ఆసియా క్రీడల్లో 107, పారా గేమ్స్‌లో 111 పతకాలతో సత్తా చాటారని గుర్తు చేశారు. వన్డే ప్రపంచకప్‌లో భారతక్రికెట్ జట్టు అందరి మనసులను గెలుచుకుందన్నారు. చంద్రయాన్3 విజయవంతంపై చాలా మంది తనకు సందేశాలు పంపుతున్నారని ప్రధాని తెలిపారు. శాస్త్రవేత్తల కృషితో ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగం విజయవంతం అయిందని, ఇది అందరికీ గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా శారీరక, మానసిక ఆరోగ్య పాధాన్యతను ప్రధాని నొక్కి చెపారు.ఈ దిశగా చేపట్టిన' ఫిట్ ఇండియా'లో భాగంగా తీసుకున్న పలు చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్, భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్,చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ తమ ఫిట్‌నెస్ రహస్యాలను పంచుకున్నారు.అయోధ్యలో రామమందిరంపై దేశం యావత్తు ఉత్సుకతతో ఎదురు చూస్తోందని మోడీ అన్నారు. ప్రజలు రకరకాలలుగా తమ భావాలను వ్యక్తం చేస్తున్నారన్నారు.గత కొన్ని రోజులుగా శ్రీరాముడు, అయోధ్యపై కొత్త పాటలు, భజన్‌లు, కవితలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వాటిలో కొన్నిటిని తాను సోషల్ మీడియాలో పంచుకున్నానని కూడా వెల్లడించారు.ఈ చరిత్రాత్మక ఘట్టంలో కళా ప్రపంచం తనదైన శైలిలో భాగస్వామ్యం అవుతోందని అభిప్రాయపడ్డారు. అలాంటి సృజనాత్మకతను సోషల్ మీడియాలో' శ్రీరామ్ భవన్' హ్యాష్‌ట్యాగ్‌తో పంచుకోవాలని కోరారు.

## ఆస్తులు అమ్ముకుని రాజకీయాలు చేశా

విశాఖపట్టణం,తనకు ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగాలని ఉందని.. అందుకే తాను వైసీపీ నుంచి జనసేనలో చేరానని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ వెల్లడించారు. ఇటీవల జనసేనలో చేరిన ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల కోసం 60 ఎకరాల భూమి, 10 సైట్లు అమ్ముకున్నానని.. తన రాజకీయ భవిష్యత్ నాశనం కావడానికి వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కారణమని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఓడించడమే తన లక్ష్యమని వంశీకృష్ణ యాదవ్ స్పష్టం చేశారు. వైసీపీలో గుడివాడ అమర్నాథ్ జాక్‌పాట్‌తో మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి తన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని వంశీకృష్ణ యాదవ్ హెచ్చరించారు.మరోవైపు పవన్ కళ్యాణ్‌పై అభిమానం ఉన్న వారందరినీ జనసేనలో చేర్పిస్తానని, అందరికీ జనసేనలో సముచిత స్థానం కల్పిస్తానని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అన్నారు. త్వరలోనే విశాఖ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు ఉంటాయన్నారు. విశాఖ సిటీలో ఎక్కడైనా పోటీ చేస్తానని జగన్‌ను అడిగానని.. కానీ గాజువాక నుంచే పోటీ చేయమన్నారని.. తాను చేయనని చెప్పానన్నారు.

# పెరుగుతున్న వెదురుసాగు విస్తీర్ణం.. సత్ఫలితాలనిస్తున్న బాంబూ మిషన్

అమరావతి, రాష్ట్రంలో రూ 10 కోట్లతో ఈ ఏడాది జులై నుంచి అమలవుతున్న నేషనల్ బాంబూ (వెదురు) మిషన్ (ఎన్.బి.ఎం) సత్ఫలితానిస్తోంది. 500 హెక్టార్లుగా ఉన్న వెదురుసాగును 2023-24లో 1500 హెక్టార్లకు విస్తరింపచేయాలని నిర్ణయించగా గడిచిన ఆరు నెలల్లోనే లక్ష్యానికి చేరువయినట్టు అంచనా. ఈ ఏడాది మే చివరినాటికి ముగిసే సాగు సంవత్సరంలో సుమారు 2 వేల హెక్టార్ల విస్తీర్ణానికి చేరువయ్యే అవకాశముంది. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో బాంబూ మిషన్ అమలు చేస్తోంది.నేల స్వభావం, వాతావరణం ఆధారంగా వెదురు సాగుకు ఏపీ అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు. మూడేళ్ల పాటు అమలులో బాంబూ మిషన్ ద్వారా 2022-23లో 500 హెక్టర్లతో మొదలయి 2023-24లో 1500హెక్టారక్లు, 2024-25లో 3,000 హెక్టార్లకు విస్తరింపచేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

ఈ మేరకు గతంలో అటవీశాఖ పరిధిలో ఉండే వెదురసాగును రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానశాఖ ఆధీనంలోకి తీసుకొచ్చింది.వెదురుసాగును కేవలం అటవీ ప్రాంతాలకు పరిమితం చేయకుండా ఆర్ఓఎఫ్ఆర్ భూములు, ప్రైవేటు భూములు, కాల్వలు, చెరువులు, రిజర్వాయర్ల గట్లపై కూడా పెంచేలా నిబంధనల్లో ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. బాంబూ మిషన్‌ను విజయవంతం చేసేందుకు వెదురుసాగును ప్రోత్సహించేలా రాష్ట్ర స్థాయి కమిటీ పర్యవేక్షణ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో ఏపీ వ్యవసాయ మిషన్ చైర్మన్, వ్యవసాయ, ఉద్యానశాఖ కమిషనర్లతో పాటు- అటవీ, పర్యావరణ, పరిశ్రమ శాఖల కార్యదర్శులు వైస్ చైర్మన్లుగా వ్యవహరిస్తున్నారు.వెదురుసాగు చేపట్టే రైతులందరూ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వభూముల్లో చేప ట్టే వెదురుసాగుకు ప్రభుత్వం నుంచి నూటికి నూరుశాతం సబ్సిడీ అందుతోంది. వెదురుసాగును ప్రత్యేకంగా ప్రోత్సహించేందుకు కోసం ఏర్పాటు చేసే నర్సరీలకు కూడా బాంబూ మిషన్ ద్వారా 40 శాతం సబ్సిడీ అందుతుంది. రైతులకు వివిధ రూపాల్లో అందించే రాయితీలు, సబ్సిడీల కోసం రూ 1184 కోట్లతో బాంబూ మిషన్ అమలు



మిషన్ అమలు చేస్తుండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తి ప్రాతిపదికన వ్యయం చేయనున్నాయి.

90 ఏళ్ల వరకు ఆదాయం

వెదురు మొక్కను నాటిన తరువాత నాలుగో ఏడాది నుంచి రైతులకు ఆదాయం వస్తుంది. నేల సారం ఆధారంగా గరిష్టంగా 90 ఏళ్ళ వరకు దిగుబడి నివ్వటం వెదురు ప్రత్యేకత..అంతేకాదు..కార్బన్ డయా-క్సై-స్డ్ ను తీసుకుని ఆక్సిజన్‌ను అందించే వెదురు సాగు పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని అధికారులు చెబుతున్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే కాలుష్యాన్ని నివారించేందుకు కూడా వెదురు ఉపయోగపడుతుంది.కాలుష్య నియంత్రణ కోసం ఇప్పటివరకు బొగ్గును వాడుతుండగా దీని వల్ల ప్రమాదకరమైన బొగ్గు పులుసు వాయువు (సీఓ2) విడుదలై వాతావరణాన్ని కాలుష్యమయం చేస్తున్నందున వెదురు గుళికలు వాడాలని జాతీయ ఇంధన విధానంలో కేంద్ర ప్రభుత్వం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సూచించింది. దీంతో వెదురు బొంగుల నుంచి తయారుచేసే వెదురు గుళికలకు భారీ డిమాండ్ ఏర్పడింది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి ప్రతి ఏడాది సుమారు 30 లక్షల టన్నుల వెదురు బొంగులకు డిమాండ్ ఉన్నట్టు అంచనా. ఈ నేపథ్యంలో వెదురు సాగు విస్తీర్ణం రానున్న రెండేళ్లలో అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని అంచనా.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com